# చిట్టి కథ

- జెన్



## పాట

వేటూరికి ఎవరు చెప్పారు?
ఆత్రేయకు ఎలా తెలుసు?
ప్రేమలో పడ్డాక..
ప్రతి సినిమా పాటా..
నన్ను ఉద్దేశించి రాసినట్టే
అనిపిస్తున్నది.



## జేబు

ఒకటో తేది.
జేబు బరువుగా.
మనసు తేలికగా.
ఇరవై తొమ్మిదో తేది.
జేబు తేలికగా.
మనసు బరువుగా.



## లంచం

పదివేలు లంచం తీసుకుని
ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చింది
తన కొడుకు వెళ్లే స్కూల్ బస్‌కే
అని ఆ అధికారికి తెలిసేసరికి..
శిథిలమైన వాహనంలో
చిన్నారుల శవాలు!



## పసిబిడ్డ

ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు
పంపడం ఆపేశాను.
నాకంటూ
ఓ అందమైన ఫ్రెండ్
దొరికాడు.
తొమ్మిది నెలల
ఎదురుచూపు
తర్వాత.



## శుభాకాంక్షలు

హ్యాపీ బర్త్‌డే.
హ్యాపీ బర్త్‌డే.
హ్యాపీ బర్త్‌డే.
బ్యాంకులు, బీమా సంస్థలు,
రిటైల్ షాపులు,
బంగారం దుకాణాల
మెసేజులే అన్నీ.
ఒక్క ఆత్మీయుడికి కూడా
నేను గుర్తున్నట్టు లేను.